# బ్లాక్ ఎంబ్రాయిడరీ

*అందమైన ఇంటి అలంకరణ ఎంబ్రాయిడరీ పాటర్న్స్ నుంచి బట్టలు, యాక్సెసరీస్ వరకూ అన్నీ అందంగా ఉంటాయి. మీరు ఏదైనా చూస్తే, మరి మీరే ఎందుకు సొంతంగా చేసుకోకూడదు?*



## కావాల్సిన మెటీరియల్

మెషిన్ పెద్ద హూప్
హూప్ కంటే ఒక అంగుళం పెద్దదైనా ఒక తెల్లని బేస్ ఫ్యాబ్రిక్
మీరు తీసుకున్న హూప్ సైజ్ లోపల పట్టేలా ఒక 5.5 అంగుళాలు
పొడవు 5.5 అంగుళాల వెడల్పు గల వాడింగ్ పీస్
మీరు తీసుకున్న హూప్ సైజ్ లోపల పట్టేలా ఒక 5.5 అంగుళాలు
పొడవు 5.5 అంగుళాల వెడల్పు గల సాటిన్ ఫ్యాబ్రిక్
హూప్ కంటే ఒక అంగుళం పెద్దదైనా ఒక గ్లాస్ నైలాన్ లేదా ఆర్గంజా ఫ్యాబ్రిక్
రెండు వేర్వేరు రంగుల దారాలు
ఎంబ్రాయిడరీ కటింగ్ కత్తెర







ఎంబ్రాయిడ్డరీ హూప్ ని తీసుకుని, దాన్ని అన్ లాక్ చేసి, ఇన్నర్ హూప్ ని తీసేయండి. ఇప్పుడు అవుటర్ హూప్ మీద ఫ్యాబ్రిక్ ని పెట్టండి, తర్వాత ఇన్నర్ హూప్ ని పెట్టండి. ఫ్యాబ్రిక్ ని సాగదీయటం మర్చిపోకండి అప్పుడే క్రీసెస్ ఉండవు, పొరపాట్లులేకుండా ఎంబ్రాయిడరీ వస్తుంది. హూప్ ని లాక్ చేయండి, తర్వాత ఈ వీడియోలో చూపించినట్టుగానే మ్యాగ్నెటిక్ క్లాంప్స్ తో అది కదలకుండా గట్టిగా ఫిక్స్ చేయండి.





ఇప్పుడు హూప్ ని మీ ఉషా జానోమ్ మెమరీ క్రాఫ్ట్ స్కైలైన్ ఎస్ 9 కుట్టుమిషన్ కి జోడించి గట్టిగా బిగించండి. టచ్ స్క్రీన్ ని వాడటం కోసం మెషిన్ తో పాటు వచ్చే స్టైలస్ ని ఉపయోగించండి, ఫోల్డర్ ఐకాన్ మీద క్లిక్ చేసి పాటర్న్ ని ఎంచుకోండి.



మనం సృష్టించబోయే పాటర్న్ ని డ్రైవ్ నుండి ముందే మెషిన్ లోకి అప్ లోడ్ చేసి ఉంటుంది, కానీ ఆర్టిస్టిక్ డిజిటైజర్ సాఫ్ట్ వేర్ ని ఉపయోగించి మీరు మీకు నచ్చిన అందమైన సొంత పాటర్న్స్ ని తయారుచేసుకోవచ్చు.




స్క్రీన్ మీద మీరు హూప్ పేరుని చూడొచ్చు, దాని సైజ్ ఆర్ ఈ 20ఏ:170x200ఎంఎం, డిజైన్ సైజ్ 144x144 ఎంఎం, నిముషానికి 700 కుట్లుఅ ని ఉంటుంది, మనం వాడే రంగుల సంఖ్య ఉంటుంది, ఈ కుట్టుకి ఎంబ్రాయిడరీ సమయం, ఏడు నిముషాలు.





ఒకటికి రెండుసార్లుర రంగులని పరీక్షించుకోండి, మీరు కుట్టుకోవాలనుకుంటున్న రంగుని ఎంచుకున్నారా అని నిర్ధారించుకోండి.













ఇంక ఇప్పుడు వాడింగ్ షీట్ ని తీసుకోండి, దాన్ని శాటిన్ ఫ్యాబ్రిక్ మీద పెట్టుకోండి. ఈ రెండు మెటీరియల్స్ ని ఎంబ్రాయిడరీ హూప్ మీద ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టుకోవాలి. ఆ తర్వాత టచ్ స్క్రీన్ దగ్గరికొచ్చి, ట్రేసింగ్ విత్ టాక్ స్టిచ్ ఆప్షన్ ని ఎంచుకోవాలి, ఇది తాత్కాలిక కుట్టుతో ఈ మూడు మెటీరియల్స్ ని కలిపి ఉంచుతుంది, తర్వాత ఆ కుట్టుని సులభంగా ఊడదీసేయవచ్చు.  స్టార్ట్ ని ప్రెస్ చేసి, మెషిన్ దానికదే కుట్టటాన్ని మీరు చూడొచ్చు. కాకపోతే అది కుడుతూ ఉన్నప్పుడు మీరు ఫ్యాబ్రిక్ ని గట్టిగా పట్టుకోవాలి అంతే.


అది పూర్తి అయ్యాక, టాక్ స్టిచ్ మెనూని క్లోజ్ చేసి, మళ్ళీ పాటర్న్ స్క్రీన్ కి వెళ్ళండి. ఇక మొదటి స్టెప్ ని మొదలుపెట్టండి, అంటే పువ్వుల/ఫ్లోరల్ డిజైన్ ని తయారుచేయటం అన్నమాట. స్టార్ట్  ప్రెస్ చేసి, మెషిన్ మ్యాజిక్ చేయటాన్ని చూడండి. దారాన్ని కట్ చేసుకోండి. స్టార్ట్  ప్రెస్ చేయండి. స్క్రీన్ మీద కూడా మీరు ప్రొగ్రెస్ ని ట్రాక్ చేయవచ్చు. చాలా సౌకర్యంగా ఉంది, కదా?

మొదటి స్టెప్ పూర్తి అయిపోగానే, మెషిన్ దానికదే ఆగిపోతుంది. తరువాతి స్టెప్ కోసం, హూప్ ని అన్ లాక్ చేసి, దాన్ని మెషిన్ నుండి తీసేయాలి. డిజైన్ ఎంత అద్భుతంగా ఉందో మీరే చూడండి. కానీ ఇది ఇంకా పూర్తవ్వలేదు. ఇప్పుడు మనం టాక్ కుట్లని తీసేసి, ఈ వీడియోలో చూపించినట్టుగా కుట్లలో చిన్న కట్స్ పెట్టుకుని, వాటిని లాగాలి. అది అయ్యాక, మిగిలిన శాటిన్ సిల్క్ ని కట్ చేసుకుని, ఎంబ్రాయిడరీ చుట్టూ వాడింగ్ చేసుకోవాలి. జాగ్రత్తగా కట్ చేసుకోవాలి, మీ డిజైన్ మీద కట్ చేయకండి. కోరుకున్న ఫలితాలను సాధించేందుకు ఎంబ్రాయిడరీ కత్తెరని వాడటం మంచిది. ఇది కొంచెం గమ్మత్తుగా ఉండొచ్చు, కాకపోతే చేతులు కదల్చకుండా కట్ చేసుకోవాలి.

కట్ చేసుకున్న తర్వాత, మాగ్నెటిక్ క్లాంప్ సహాయంతో గ్లాస్ నైలాన్ లేదా ఆర్గంజా ఫ్యాబ్రిక్ ని ఎంబ్రాయిడరీ మీద పెట్టి గట్టిగా బిగించండి. మొదటి స్టెప్ ని మళ్ళీ ఈ ఫ్యాబ్రిక్ కోసం రిపీట్ చేసుకోవాలి. ప్రెసర్ ఫూట్ కింద మళ్ళీ హూప్ బ్యాక్ ని పెట్టేసి, దాన్ని గట్టిగా లాక్ చేసుకోండి, మళ్ళీ టచ్ స్క్రీన్ మీద కలర్ 1 ని ఎంపిక చేసుకుని, స్టాట్ ని ప్రెస్ చేయండి. ఎంబ్రాయిడరీని మొదలుపెట్టటానికి ముందు ఏవైనా అదనంగా దారాలు మిగిలి ఉంటే వాటిని మర్చిపోకుండా కట్ చేయండి. ఫ్లవర్ ఎంబ్రాయిడరీ పూర్తి అవ్వగానే, మెషిన్ దానికదే ఆగిపోతుంది. స్టెప్ 2 కి వెళ్లడానికి ముందు దారం రంగు మార్చడానికి అదే మీకు క్యూ. ఇప్పుడు స్టాట్ ప్రెస్ చేసి మెషిన్ ని అలాగే వదిలేయండి.







స్టెప్ 3 కోసం, మనం మళ్ళీ దారం రంగుని గ్రీన్ కి మార్చుకోవాలి, అవుటర్ బోర్డర్ ని మెషిన్ దానికదే కుట్టేలా వదిలేయాలి.

ఈ స్టెప్స్ అన్నీ పూర్తైపోయిన తర్వాత, టచ్ స్క్రీన్ మీద ఉన్న హూప్ రిమూవింగ్ బటన్ ని ప్రెస్ చేసి, ఎంబ్రాయిడరీ హూప్ లాక్ ని అన్ లాక్ చేసుకుని, ప్రెసర్ ఫూట్ అడుగు నుండి దాన్ని బయటికి తీసేయండి.

బ్రహ్మాండంగా ఉందికదా? చివరగా, మాగ్నటిక్ క్లాంప్స్ తీసేయండి, ఇప్పుడు చక్కగా కుట్టుకోవచ్చు

1-2-3 గా ఎంతో సులభంగా అందమైన పాటర్న్స్ ని కుట్టచ్చని చెప్పామా? దాని అర్థం ఇదే మరి. ఉషా మెమరీ క్రాఫ్ట్ రేంజ్ ఎంబ్రాయిడరీని కష్టంలేకుండా, సరదాగా ఉండేలా చేస్తోంది. ఇప్పుడు ఇలాంటి ఎన్నో బ్లాక్స్ ని సులభంగా కుట్టుకోవచ్చు, బెడ్ కవర్స్, క్విల్ట్స్ ని కుట్టుకుని, మీ ఇంటిని అందంగా మార్చుకోవచ్చు.